క్లుప్తంగా

'వైద్యం పేరుతో వ్యాపారం'



హన్మకొండ అర్బన్: వైద్యం పేరుతో వ్యాపారం చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సోముల కిశోర్ డిమాండ్ చేశారు. 49వ డివిజన్‌లోని ప్రగతినగర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ నగరంలో పలు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమానులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చుకొని రోగులను దోచుకుంటున్నారని వివరించారు. వైద్య వ్యాపారం కోసం ప్రత్యేకంగా పీఆర్‌ఓలను ఏర్పాటు చేసుకొని రోగులను తీసుకువచ్చే ఆర్‌ఎంపీ, పీఎంపీలకు 25 నుంచి 35 శాతం కమిషన్‌లు ఇస్తూ దందా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జ్వరం వచ్చి ఆస్పత్రికి వెళ్తే అవసరం లేకున్నా రక్త పరీక్షలు, స్కానింగ్ తీయిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో శివరాత్రి కర్ణాకర్, రచపుడి యువన్, అరవింద్, అనిల్ పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజలు

ఖిలా వరంగల్: వరంగల్ శాంతినగర్‌లోని శాకరాశికుంట కట్టపై గ్రామ దేవత భూలక్ష్మి, శ్రీలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో సోమవారం ఉదయం జరిగాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ముస్కమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ముస్కమల్ల అరుణ, సభ్యుల సహకారం, వేద పండితుడు భాస్కరాచార్యులు, రుత్వికుల నేతృత్వంలో గ్రామ దేవతలకు ప్రజలు పూజలు చేశారు. బొడ్రాయిని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో పులిశేరి నరేందర్, గాదె మధుసూదన్, మంద శ్రీను, మాదాసి రాజు, కత్తెరశాల వేణు, శ్రీధర్, అయూబ్, మీసాల ప్రకాశ్, వద్దిరాజు వెంకన్న, సోమలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

24న ఎంఎస్ఎఫ్ రాష్ట్ర సదస్సు

కేయూ క్యాంపస్: ఈనెల 24న కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్‌లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు తోకల చిరంజీవి మాదిగ తెలిపారు. సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కేయూలో సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగ రంగాల్లో వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు బొడ్డు దయాకర్, భిక్షపతి, సతీష్, రాగల్ల ఉపేందర్, తిరుపతి, మంద భాస్కర్, వడ్డేపల్లి మధు, ముక్కెర ముకేశ్, కుమ్మరి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

'పోలీస్' త్యాగాలు చిరస్మరణీయం



హసన్‌పర్తి: దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట రాంబాబు సూచించారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాలలో పోలీస్ అమర వీరుల సంస్మరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలో ప్రాణత్యాగాలు చేసిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశానికి సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓను సస్పెండ్ చేయాలి

కాజీపేట సెంటర్: వరంగల్ డీఎంహెచ్‌ఓ వెంకటరమణ స్టాఫ్ నర్సు రిక్రూట్‌మెంట్‌లో మెరిట్ ఉన్న వ్యక్తుల వద్ద లంచాలు తీసుకోవడంతో పాటు, పల్లె వెలుగు పోస్టింగ్ కోసం డాక్టర్ల నుంచి డబ్బులు తీసుకోవడం, కంటి వెలుగు ప్రోగ్రాంలో ప్రతీ యూనిట్‌కు ఒక వాహనాన్ని ఏర్పాటు చేసే దానిలో పూర్తి స్థాయిలో వాహనాలు కేటాయించకపోవడం వంటి పలు వాటిల్లో అవినీతికి పాల్పడడం జరిగిందని ఆరోపిస్తూ ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం కలెక్టర్ డాక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నాయకుడు తడుగుల విజయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాడ రంజిత్, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడపాక రాజేందర్ పాల్గొన్నారు.

వెబ్ ఆప్షన్స్ ఎంచుకోవాలి

కాజీపేట సెంటర్: మహబూబాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా ఫార్మసీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి చేరేందుకు టీజీఈఏపీసెట్ ద్వారా బాలికలు వెబ్ ఆప్షన్స్ ఎంచుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.స్వప్నరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు ధ్రువ పత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గ్రీవెన్స్‌లో వినతులు

హన్మకొండ అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని నగరవాసులు గ్రీవెన్ సెల్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈమేరకు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలోని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్యను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాత ఇనుప సామాన్ల దుకాణాన్ని తొలగించాలి

మడికొండలో ఉన్న పాత ఇనుప సామాన్ల దుకాణం నుంచి వెలువడే దుర్గంధం, చెత్త, రబ్బర్, రాగి కాల్చడంతో వచ్చే విషవాయువులు, దోమలతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని స్థానికులు లావణ్య, యాదమ్మ, లక్ష్మి తెలిపారు. ఈమేరకు పాత ఇనుప సామన్ల దుకాణాన్ని తొలగించాలని గ్రీవెన్స్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు.

ఆక్రమణను అడ్డుకోవాలి

నగరంలోని 46వ డివిజన్ మడికొండలోని ఎస్సీ, బీసీ కాలనీవాసుల కమిటీ హాల్‌కు చెందిన సర్వే నంబర్ 1631లోని 770 గజాల భూమిని కొంతమంది ఆక్రమించారని ఎస్సీ, బీసీ కాలనీ మహిళా కమిటీ నాయకులు తెలిపారు. కబ్జాదారులపై చర్య తీసుకోవాలని గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు కె.సునీత, రజిత, యాదమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ సర్కిల్ ఏర్పాటు వద్దు

బాలసముద్రం ఎస్సీ సంక్షేమ బాలికల కళాశాల హాస్టల్ ఎదురుగా గిరిజన బాలుర హాస్టల్‌లో స్టడీ సర్కిల్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల బాలికల హాస్టల్ ఎదురుగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం వల్ల పలు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, ఈ భవనం అమ్మాయిల హాస్టల్ నుంచి కనీసం 20 మీటర్ల దూరం కూడా ఉండదని పేర్కొన్నారు. హాస్టల్‌కు ప్రహరీ తప్ప సెక్యూరిటీ కూడా లేదని తెలిపారు. స్టడీ సర్కిల్‌ను ఇక్కడ కాకుండా మరోచోట ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పత్తిలో తేమశాతం పెంచేందుకు చర్య తీసుకోవాలి

వరంగల్: పత్తి కొనుగోళ్లలో 8నుంచి 12శాతం వరకు తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని, సీసీఐలో ఉన్న నిబంధనల్లో సడలింపు ఇచ్చి 18శాతం వరకు తేమ ఉన్నా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. ఈమేరకు మంత్రి కొండా సురేఖకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని మద్దతు ధర రూ.7,525కు కొనుగోలు చేసేందుకు సీసీఐ నిర్ణయించిందన్నారు. సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఒడెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాల్లో అవకాశం కల్పించాలి

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో రోజు పనిచేస్తూ, దీనిపైనే ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు సీసీఐ కేంద్రాల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేసేందుకు అవకాశం కల్పించాలని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కార్మిక సంఘ సమైఖ్య నాయకులు కోరారు. ఈమేరకు మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు సుంచు కనకయ్య, అయిలయ్య, మల్లేషం, సుధాకర్, గజేందర్, రాజేందర్, యాకయ్య, శ్రీను, దేవేందర్, రాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

అంకితభావంతో పనిచేయాలి

మామునూరు: క్రమశిక్షణ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని, నేరాల నియంత్రణపై పోలీసులు దృష్టి సారించాలని సీపీ అంబర్ కిషోర్‌ఝా సూచించారు. ఖిలా వరంగల్ మండలం మామునూరు పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ తిరుపతితో కలిసి సీపీ సోమవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం పెండింగ్ ఉన్న కేసుల వివరాలను ఇన్‌స్పెక్టర్ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎస్సైలు కృష్ణవేణి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

హసన్‌పర్తి: పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. భీమారంలోని శుభం కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి సీపీ అంబర్ కిశోర్‌ఝా హాజరై రక్తదాతకు సర్టిఫికెట్లు అందజేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ, సతీష్ పాల్గొన్నారు.



మామునూరు పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీపీ

చేప పిల్లలకు బదులు నగదు ఇవ్వాలి

న్యూశాయంపేట: ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీకి బదులు సొసైటీల ఖాతాల్లో నగదును జమచేయాలని, మత్స్యకారులకు రూ.5వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని తెలంగాణ మత్స్యకార్మిక సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్ డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం ఆవిర్భవించి 24ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా నగరవ్యాప్తంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా హనుమకొండ ఓల్డ్ బస్‌డిపో వద్ద వెంకట్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నిమ్మల విజేందర్, కుమారక్క, సమ్మక్క, రవీందర్, దుర్గయ్య, మల్లయ్య, సతీష్, స్వామి, సతీష్, రవి, అశోక్, పిచ్చయ్య పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేయాలి

హన్మకొండ చౌరస్తా: మత్స్యకారుల సంక్షేమం, అభ్యున్నతికి బడ్జెట్‌లో రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలని టీఎంకేఎంకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రవీందర్ డిమాండ్ చేశారు. టీఎంకేఎంకేఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ పెద్దమ్మగడ్డ శివారులోని జ్యోతిబస్‌నగర్ కాలనీ ఫేజ్ –2లో సంఘం జెండాను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ మత్స్యకారుల హక్కులు, సంక్షేమం కోసం 24ఏళ్ల క్రితం సంఘం ఏర్పడిందని వివరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు సతీష్, రవి, శ్యామ్, అశోక్, రాజేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా సఖి



విద్యారణ్యపురి: సఖి సెంటర్ ద్వారా అందిస్తున్న ఐదు రకాల సేవలను బాధిత మహిళలు, బాలికలు వినియోగించుకోవాలని సఖి సెంటర్ లీగల్ కౌన్సెలర్ శ్రీదేవి కోరారు. కేయూ క్రాస్‌రోడ్డులోని మేధా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, లెక్చరర్ల సమక్షంలో విద్యార్థినులకు సఖి సేవలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ బాధిత మహిళలు ఉచిత కౌన్సెలింగ్, న్యాయ, వైద్యం, పోలీసు సాయంతోపాటు ఉచిత వసతి కల్పించనున్నట్లు వివరించారు. కేసు వర్కర్ హరిత మాట్లాడుతూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గృహహింస, వరకట్న వేధింపులు పనిచేసే చోట వేధింపులు, అత్యాచారాలు, అఘాత్యాలకు గురయ్యే బాధిత మహిళలు, 181, 1098, 100 నంబర్లలో సంప్రదిస్తే తక్షణ రక్షణ కల్పించనున్నట్లు వివరించారు.

లీకేజీలకు మరమ్మతులు

● 'సాక్షి' కథనానికి స్పందన



ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డుపై ప్రధాన తాగునీటి పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మతులు చేస్తున్నారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టాలనే శీర్షికతో సాక్షి దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, బల్దియా అధికారులు సోమవారం స్పందించారు. పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో శానిటరీ జవాన్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్, టీవీకి దూరంగా ఉండాలి



విద్యార్థికి పరీక్ష ప్యాడ్, డైరీ అందజేస్తున్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి కేంద్రీకరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సూచించారు. హసన్‌పర్తిలోని పాఠశాలలో విద్యార్థులకు సోమవారం డైరీలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కిరణ్, గడ్డ శివరాంప్రసాద్, దేవస్థాన ధర్మకర్త ఆరెల్లి వెంకటస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకన్న, మాజీ సర్పంచ్ మదన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

ఇటీవల అనారోగ్యానికి గురైన హసన్‌పర్తి మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్‌ను ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

భర్త చెంతకు భార్యను చేర్చిన 'సఖి'

హన్మకొండ: భర్త వేధింపులు భరించలేక ఇంటిలో నుంచి బయటకు వెళ్లి హనుమకొండ కిషన్‌పురలో రెండు నెలల పాపతో రాత్రి 10 గంటల సమయంలో ఒంటరిగా దిక్కుతోచని స్థితిలో ఉన్న మహిళను సఖి కేంద్రం చేరదీసింది. వివరాలు తెలుసుకుని ఆమె భర్తను సఖి కేంద్రానికి పిలిచి ఇరువురికి కౌన్సెలింగ్ ఇచ్చి భర్తకు భార్యను సఖి కేంద్రం బాధ్యులు సోమవారం అప్పగించారు. సఖి కేంద్రం అడ్మిన్ పి.హైమావతి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18న రాత్రి 10 గంటలకు కిషన్‌పురలో రెండు నెలల పాపతో ఓ మహిళ ఒంటరిగా రోడ్డుపై నిలబడి దిక్కుతోచని స్థితిలో ఉండగా స్థానికులు గమనించి 181కు కాల్ చేశారు. వెంటనే సఖి సిబ్బంది హనుమకొండ పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి బాధిత మహిళ, పాపను చేరదీసి హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని సఖి సెంటర్‌కు తరలించారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహిళ ఆంధ్రాకు చెందిన వ్యక్తిని ప్రేమించి రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకుంది. ఆమె భర్త మేస్త్రీగా పనిచేస్తూ రోజు మద్యం తాగి వచ్చి బాలింత అని కూడా చూడకుండా శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈనెల 18న పాపతో ఆ మహిళ ఇంటి నుంచి బయటకు వచ్చింది. ఈక్రమంలో ఆమెను సఖి సెంటర్ చేరదీసి ఆశ్రయం కల్పించింది. కౌన్సెలింగ్ అనంతరం ఇష్టపూర్వకంగా భర్తతో వెళతానని భార్య ఒప్పుకోవడంతో పంపించినట్లు సఖి సెంటర్ అడ్మిన్ హైమావతి వివరించారు.



భర్తకు భార్యను అప్పగిస్తున్న సఖి బాధ్యులు

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఖిలా వరంగల్: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణగౌడ్ హెచ్చరించారు. ఆటో డ్రైవర్ల ఇష్టారాజ్యం అనే శీర్షికతో సాక్షి దినపత్రిలో సోమవారం ప్రచురితమైన కథనానికి వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ స్పందించారు. వరంగల్ ఫోర్ట్ జంక్షన్, అండర్ బ్రిడ్జి, జీపుల అడ్డా, స్టేషన్ రోడ్డు, పోచమ్మమైదాన్, వరంగల్ చౌరస్తా, ఎంజీఎం జంక్షన్, కాశిబుగ్గ, వెంకట్రామ జంక్షన్లలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరించకూడదని, ఎక్కడపడితే అక్కడ ఆటోలు నిలపరాదని, ప్రయాణికులతో మర్యాదగా మెలగాలని సూచించారు. ఎస్సైలు యాదగిరి, ఆర్ఎస్సై సాయికిరణ్ పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్

సాక్షి స్పందన

టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి



మడికొండ గురుకులంలో ఓటరు నమోదు పత్రాలను పంపిణీ చేస్తున్న శ్రీపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు

విద్యారణ్యపురి / మడికొండ: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. కాజీపేట మండల శాఖ అధ్యక్షుడు దేవిరెడ్డి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈమేరకు మడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, పలు ఉన్నత పాఠశాలలను సందర్శించారు. అర్హులైన ఉపాధ్యాయులను ఓటర్లుగా నమోదు చేయించారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గతంలో పరిష్కరించానని గుర్తుచేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతిరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ ఫలిత శ్రీహరి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు బీరం సంధ్యారాణి, బాధ్యులు వెన్నవరం రామచంద్రారెడ్డి, దండ కోమల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, శిరీష, హన్యానాయక్, వీరప్రతాప్, ప్రభాకర్‌రెడ్డి, రత్నకుమారి, పావని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



హన్మకొండ అర్బన్ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని నాలుగో డివిజన్ పెద్దమ్మ గడ్డ జ్యోతిబసు నగర్ ఫేస్–1, 2, రెండవ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ కాలనీలోని పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ నాయకులు మంద మల్లేశం, ఇంజపెల్లి రాజు ,బొట్ల కుమారస్వామి, భాస్కర్, ఒంటెల పాపయ్య, మద్దెల సురేందర్, అభిరామ్ రాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

25న మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్

హన్మకొండ చౌరస్తా: కనీస వేతన చట్టం అమలు చేయాలని, శాశ్వత ప్రాతిపదికన డిమాండ్ల సాధనకు ఈనెల 25వ తేదీన మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య తెలిపారు. హనుమకొండలోని 9, 10వ డివిజన్లలో సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికులతో సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కార్మికులకు నెలకు రూ.21 వేలు చెల్లిస్తుంటే, తెలంగాణలో కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, శానిటరీ జవాన్లు వడ్డెమాని శ్రీను, బాబు, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఏ టాపర్‌కు సన్మానం

విద్యారణ్యపురి: ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్ఏ తెలుగులో టాపర్‌గా నిలిచి ఉపాధ్యాయుడిగా నియామకమైన మంగ నిఖిల్‌ను తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అండ్ కమ్యూనికేషన్ ట్రస్ట్ (టీజీ ఫ్యాక్ట్) ఆధ్వర్యంలో హనుమకొండలో సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో టీజీ ఫ్యాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ హోమియోపతి డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు ఇజ్జగిరి అజయ్, సెక్రటరీ మంగ రాజన్న, కోశాధికారి రామస్వామి, బాధ్యులు తుంగ సారయ్య, కంప రమేష్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడలిస్ట్‌కు అభినందన

హసన్‌పర్తి: ఈనెల 19, 20వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ విభాగంలో బంగారు పతకం సాధించిన హసన్‌పర్తి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్.ఇషాక్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, పీడీ పార్థసారథి, బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పెద్దమ్మ నర్సింహారాములు, తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ దాడులు

ఖిలా వరంగల్: గుట్కాలు నిల్వ చేసి విక్రయిస్తున్న పాన్ షాపుపై టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం దాడి చేశారు. సుమారు రూ.45,080ల విలువైన గుట్కాలను సీజ్ చేసి, పాన్‌షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. వరంగల్ శాకరాశికుంట కీర్తి బార్ ప్రాంతంలో తాళ్ల మురళికి చెందిన పాన్‌షాపుపై ట్రాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎల్.పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం కేసును మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

పలువురికి జరిమానాలు

రామన్నపేట: లైసెన్స్ లేకుండా వాహనం నడుతూ పట్టుబడిన 10 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.9,500 వేల జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 28 మందికి రూ.43,200 జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

పాల కుమారస్వామికి అభినందన

ఖిలా వరంగల్: ఏపీ పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో ప్రపంచ తెలుగు సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో సాహిత్య సాంస్కృతిక కళాజాతర కార్యక్రమం జరిగింది. వరంగల్ ఉర్సు ప్రతాప్‌నగర్‌కు చెందిన కవి, రచయిత, సామాజిక విశ్లేషకుడు, మాతృభాష అధ్యాపకుడు పాల కుమారస్వామి (రవి) ప్రదర్శించిన సాహిత్యానికి కళావేదిక పురస్కారం అందుకున్నారు. ఈమేరకు ప్రతాప్‌నగర్‌లో కుమారస్వామిని పలువురు సన్మానించారు.

సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం



నయీంనగర్: ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరు సమతౌల్య ఆహారం తీసుకోవాలని సీడీయూ కులపతి డాక్టర్ సీహెచ్ వీ.పురుషోత్తం రెడ్డి, వినియోగదారుల హక్కుల సమాచార కేంద్రం అధ్యక్షుడు విశ్రాంత ప్రొఫెసర్ రతన్‌సింగ్ ఠాకూర్ సూచించారు. ఈమేరకు కిషన్‌పుర చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం పొందడానికి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. ఆహార నిల్వ సౌకర్యాలను మెరుగుపరిచి, ఆహారంలో కలుషితాన్ని అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్.ఆగారెడ్డి, పి.వసంతకుమార్ రెడ్డి, సీడీయూ వీసీ ప్రొఫెసర్ జి.దామోదర్, రిజిస్ట్రార్ రవీందర్, ఏఆర్ గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏడీఈ కొండమీది రాజుకు సన్మానం

హన్మకొండ: హనుమకొండ నయీంనగర్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొండమీది రాజును పలువురు సన్మానించారు. టీజీ ఎన్పీడీసీఎల్‌లో ఇటీవల జరిగిన బదిలీల్లో నయీంనగర్ ఏడీఈగా కొండమీది రాజు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. కాగా, సోమవారం కార్యాలయంలో ఏడీఈ రాజుకు అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది కలకోటి మహేందర్, తదితరులు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఇజ్జగిరి దేవేందర్, గోలి రవి, మహమ్మద్ ఇస్మాయిల్, వంశీకృష్ణ, మల్లేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత నరేందర్‌కు పరామర్శ

మామునూరు: వరంగల్ బొల్లికుంటలో బీఆర్ నేత సోల్తి నరేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈమేరకు ఆయనను బొల్లికుంటలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సోల్తీ భూమాత, సాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లేవర్స్ ఆఫ్ ఆంధ్రా రెస్టారెంట్ ప్రారంభం

హన్మకొండ: హనుమకొండ సుబేదారిలోని ఎస్‌వీఆర్ డాల్ఫిన్ ఫ్రైడ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఫ్లేవర్స్ ఆఫ్ ఆంధ్రా రెస్టారెంట్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమా దంపతులు, వరంగల్ ఎంపీ కడియం కావ్య సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు రోహిత్‌రెడ్డి, రోహిత్, సిద్దం రాజయ్య, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, నాయకులు మోహన్ రావు, చిమ్ముల అజిత్ రెడ్డి, మునిగాల అనిల్ రావు, ఎనుకంటి నాగరాజు, దీపక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని